# అత్యాచారం, హత్యకాదు.. రోడ్డు ప్రమాదం

- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

5లో



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 05, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## బరాబర్ కేసీఆర్‌పై పోటీ చేస్తా..

### అందులో అనుమానమే లేదు..

- రాజకీయాల్లో రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకోలేం
- ఆలస్యమైనా.. ప్రజామోదయోగ్యం వైపే మొగ్గు
- ఎజెండా ఉంది.. జెండా ఏంటో త్వరలో వెల్లడిస్తాం..
- బీజేపీ నేతలతో భేటీ అనంతరం జూపల్లి, పొంగులేటి..

ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంటు బరిలో సీఎం కేసీఆర్ పోటీకి దిగితే అతనిపై పోటికి తాను సిద్దమేమననీ, అందులో ఏ మాత్రం అనుమానం వద్దని మాజీ పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకోనే పరిస్థితి ఉండదు... ఆలస్యమని భావిస్తున్న వారందరికీ మా సమాధానం ఒక్కటే.. తప్పకుండా ప్రజామోదయోగ్యం వైపే మొగ్గు చూపుతామని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ నేతలతో గురువారం భేటీ ముగిసిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మధ్యపు మాటలతో మిగతా 2లో..





## మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం

- న్యూఢిల్లీలో బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభం
- సీఎం కేసీఆర్‌కు నామ నాగేశ్వరరావు సాదర స్వాగతం
- యావత్ దేశం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుంది: ఎంపీ నామ నాగేశ్వరరావు

న్యూఢిల్లీ-కెరటం న్యూస్

న్యూఢిల్లీలో బీఆర్ఎస్ భవన్ రూపంలో మహాద్భుత ఘట్టం ఆవిష్కృతమైందని పార్టీ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభమైందని అన్నారు. తెలంగాణా భవన్ ప్రారంభోత్సవంలో కేశవరావుతో కలసి పాల్గొన్న నామ నాగేశ్వరరావు కార్యక్రమానికి విచ్చేసిన సీఎం కేసీఆర్ కు అపూర్వ స్వాగతం పలికారు. బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం దేశ రాజకీయాలకు కీలకం మిగతా 2లో..

## సీఎం సారూ.. రైతులకు ఇచ్చిన హామీ గుర్తుందా?

- కర్షకులపై చిత్తశుద్ధి ఉంటే గాలిమోటార్లో వచ్చి ఇచ్చిన హామీని నెరవేర్చండి
- సీఎం కేసీఆర్‌కు కిసాన్ కాంగ్రెస్ హితవు
- రైతు ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం..
- పంటల పరిశీలనలో కిసాన్ కాంగ్రెస్ ధ్వజం..

2లో



# సీఎం సారూ... రైతులకిచ్చిన హామీ గుర్తుందా..?



ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్ ప్రతినిధి

చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను, మొక్కజొన్న కల్లాలను పరిశీలించిన కిసాన్ కాంగ్రెస్ బృందం చింతకాని మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో అకాల వర్షానికి మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో కష్టాల పాలైన రైతులను పరామర్శించట్టానికి టిపిసిసి కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకట అన్వేష్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మొత్తంలో 6 లక్షల ఎకరాల మొక్క జొన్న సాగు చేస్తే ఒక్క ఖమ్మం జిల్లాలోనే ఒక లక్ష ఎకరాల సాగులో ఉన్నదన్నారు. ఒక్కో జిల్లాలో పంట వచ్చే సమయం ఆయా జిల్లాల పంట వేసే సమయాన్ని బట్టి ఉంటుందనీ, గత నెలలో వచ్చిన వడంగండ్ల వాన వలన ఖమ్మం జిల్లాలో అధికంగా పంట నష్టం జరిగిందన్నారు. గాలికి పంట క్రింద పడటం వలన పంట చేతికి రావడానికి రైతుకు ఎక్కువ నష్టం వస్తుందని అన్నారు. పెట్టుబడి వ్యయం మరింత పెరుగుతుందన్నారు. మొక్కజొన్న పంట రేటు మొదట రూ. 2400 నుండి నేడు రూ. 1400 వందలకు పడిపోయిందని అన్నారు. ఇది వ్యాపారుల చేతివాటంగా కనిపిస్తుందనీ, రైతులను దళారులు దోచుకున్నారని అన్నారు. పంట వచ్చే సమయానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతుకు లాభం జరుగుతుందనీ, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లో విఫలం అయిందన్నారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలు మాత్రమే చేస్తుందనీ, అవి అమలు కావడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి గాలి మోటర్ లో వచ్చి హామీలు ఇచ్చి వెళ్ళిన ఎకరానికి పది వేలు కూడా ఇంతవరకు ఎవరికి రాలేదని ఎద్దేవా చేశారు. ముందుగా ముఖ్యమంత్రి ఎకరాల లెక్క ఇస్తా అని మాట మార్చి ఇప్పుడు కొంత మొత్తానికే ఇస్తాం అంటున్నారనీ, అది కూడా నేటికీ గతి లేదని ఇదేనా రైతు ప్రభుత్వం అని విమర్శించారు. ఇక ధాన్యం వేసిన రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదన్నారు. వెంటనే పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి...తడిసిన మొక్కజొన్న ,ధాన్యం కూడా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనాలని కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు

మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ను మోసం చేస్తున్నాయని అన్నారు. రైతులను వ్యవసాయం నుండి దూరం చేయడానికి బీజేపీ, బి. ఆర్.యస్ కలిసి ఆడుతున్న నాటకాల్లో భాగమే ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు తెరవక పోవడం సజీవ సాక్ష్యం అన్నారు. పంటలు ఎప్పుడు చేతికి వస్తయో ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మొదట. కేంద్రంలో బీజేపీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు మద్దతు తెలియజేశాడని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వాల విధానాల వలనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా పరిస్థితుల్లోకి రైతులను నెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టం కూడా నేటికీ అందలేదు అంటేనే వారి చిత్తశుద్ధి ఏమిటి తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీ పీసీసీ సభ్యులు వడ్డే నారాయణ రావు, కిసాన్ సెల్ ఖమ్మం ఇంచార్జ్ ముద్దునురి మధుసూధన్ రెడ్డి, దాసరి డానియల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర బ్లాక్



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మల్లెల అజయ్, పాతర్లపాడు ఎంపిటిసి బొర్రా ప్రసాద్ రావు, రామకృష్ణ కంచుమర్తి, మత్కేపల్లి సొసైటీ డైరెక్టర్ వెలమల రాముడు,మత్కేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లికొండ రామారావు,నర్సంశెట్టి శ్రీనివాస్, రాజం శ్రీను, పొద్దుటూరు గ్రామ శాఖ అధ్యక్షులు పెన్నేల్లి బ్రాహ్మాచారి, మద్దినేని నాగేశ్వరావు, పాతర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బొర్రా శేషగిరి, పరిచగాని సతీష్, కంచం వంశీ, మరియు వివిధ హెూదాల్లోని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బరాబర్ కేసీఆర్‌పై పోటీ చేస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

మూడోసారి కూడా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి రానివ్వకపోవడమే తమందరి అంతిమ లక్ష్యమన్నారు. అందుకోసం రెండు మెట్లు కాదు... ఎన్ని మెట్లు దిగడానికైనా తాము సిద్ధమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కాదు ఇతరత్రా పార్టీల నుంచి కూడా ఆహ్వానం ఉందన్నారు. కేసీఆర్ ను అధికారంలోకి రానివ్వదనేదే తమ ప్రధాన ఎజెండా అని త్వరలోనే జెండా ఎంటో ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతం జరిగిన భేటిలో కేసీఆర్ ను నిలువరించేందుకు తాము ఏ విధంగా ముందుకు వెళ్తున్నామో బీజేపీ నేతలతో చర్చించినట్లు తెలిపారు. వారు కూడా తమ విధివిధానాలను వెల్లడించారని పేర్కొన్నారు. ఇంకా చర్చలు తొలిదశలోనే ఉన్నాయని కాస్త ఆలస్యమైనా ప్రజాభీష్టా నిర్ణయానికే జై కొడతామన్నారు. అంతే తప్ప ఫలానా పార్టీ వైపు తాము మొగ్గుచూపుతున్నాం అని వస్తున్న వార్తలన్ని అవాస్తవమని కొట్టిపారేశారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నేలకొండపల్లి, 04 మే-కెరటం న్యూస్

మే డే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండలంలోని మోటాపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తమ్మినేని ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో కమ్యూనిస్టుల సహకారంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులను తగ్గించి కూలీలకు ఉపాధి లేకుండా బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అడ్డగోలుగా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని మండిపడ్డారు. కులాల మధ్య మతాల మధ్య ఘర్షణలు పెడుతూ ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. రానున్న కాలంలో దేశంలో రాష్ట్రంలో బిజెపి వ్యతిరేక శక్తులను కూడగట్టి బిజెపిని గద్దె దించుతామన్నారు. రాష్ట్రంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని తగిన పరిహారం అందించి ఆదుకోవాలని ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో తెలియజేశామన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి తగిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారని అది అమలు చేయడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షనీయమని తడిసిన ధాన్యం కొనుగోలు ఆలస్యమైతే మొక్కలు వచ్చి తూకం తగ్గిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లి ప్రమాదం ఉన్నందున తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఇంటూరి అశోక్, బెల్లం లక్ష్మి, గుగులోతు వీరు నాయక్, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, ఏలూరు రంగారావు, రామారావు, తాళ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం

(మొదటిపేజీ తరువాయి..)



కానున్నదని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి తో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా చేసిన కేసీఆర్ రానున్న కాలంలో భారత దేశంలో గుణాత్మక మార్పు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని అన్నారు.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ అని, అందుకే కేసీఆర్‌ను యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.భావి నవ భారత ప్రధాని కేసీఆర్ అని, ఆయనతోనే దేశంలో అభివృద్ధి పరిఢవిల్లుతుందని నామ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సుదర్శన పూజ, హెూమం, వాస్తు పూజల్లో కేసీఆర్‌తో కలసి నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం భూముల భూముల కౌలు వేలం

నేలకొండపల్లి, 04 మే-కెరటం న్యూస్

నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన భూములను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అధికారులు కౌలు వేలం నిర్వహించారు. సర్వే నెంబరు 394 లోని 16 ఎకరాల నాలుగు కుంటల భూమిని కౌలు సేద్యం చేసేందుకు మండలంలోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని వెంకటేశ్వర్లు హచ్చుపాట నాలుగు లక్షల ఎనిమిది వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కౌలు వేలంతో దేవస్థానానికి నాలుగు లక్షల ఎనిమిది వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు సదరు దేవస్థానం శాఖ అధికారులు తెలిపారు. ఈ వేలం పాటకు దేవస్థానం ఇన్సక్టర్ ఆర్ సమత పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో పి నారాయణచార్యులు అర్చకులు తాటిపాముల లక్ష్మీ నరసింహ, దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లక్ష్య సాధకుడు

# విక్రమార్కుడు

**రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించే నాయకుడు**
**ప్రజలను ఓదారుస్తు విజయవంతంగా 600 కిలోమీటర్ల పాదయాత్ర**
**అభినందలను తెలిపిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**
**అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కటింగ్**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ లక్ష్యసాధకుడు రాష్ట్రాన్నే ప్రగతి పదం వైపు నడిపించే సత్తా ఉన్నదీరుడు బట్టి విక్రమార్క కాంగ్రెస్ అధ్యక్షులు మహమధ్ జావేద్ కొనియాడారు. భట్టి విక్రమార్క మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 49రోజుల్లో 600 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ జెండర్ వద్ద గురువారం కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ... కన్నీటి గాథలతో నిండిపోయిన జీవితాల్లో వెలుగులు నింపడమే తన లక్ష్యంగా అట్టడుగున నలిగే వారికి వెలుగై ఒక సైనికునిల కదులుతున్న నాయకుడు భట్టి విక్రమార్క అని అన్నారు.అగ్గికి ఆహుతై, బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో బడుగు, బలహీన, అణగారిన, అట్టడుగు వర్గాలు, మైనారిటీ ప్రజలను తిరిగి బలవంతంగా నిజాం కాలం నాటి బానిసత్వవు, వెట్టి చాకిరీలోకి బలవంతంగా నెట్టివేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అన్నారు. ఈ కుట్రలను పకడ్బందీగా అమలు చేసేందుకు ధరణి అనే చట్టంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు, ఇందిరమ్మ సంక్షేమ పాలనతో అందించిన భూములను తిరిగి బలవంతంగా ప్రభుత్వం గుంజుకొంటోంది. ఈ దుర్మార్గ పాలనను ప్రజలకు వివరించుందుకు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకూ 1500కు పైగా కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తూ ప్రజలను చైతన్య వంతం చేస్తున్నారని అన్నారు. నాటి నిజాం కాలపు రజాకర్లమీద జరిగిన సాయుధ తెలంగాణ పోరాటం, తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాలు వచ్చింది.. భూమి కోసం,. భుక్తి కోసం.. విముక్తి కోసమే. దున్నేవాడిదే భూమి అంటూ జెండా ఎత్తి ఆత్మగౌరవంతో జీవించే అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ నేడు కుట్రపూరింతగా మళ్లీ నాటి ఫ్యూడల్ బానిసత్వవు, వెట్టి చాకిరలోకి తోసేస్తున్నాడు.. దీనిపై భట్టి విక్రమార్క అటు శాసనసభలోనూ, బయటా ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇప్పుడు పాదయాత్రతో ప్రజల మధ్య తిరుగుతూ.. ప్రజల్ని ఉత్తేజితుల్ని... చేస్తూ కార్యోన్ముఖుల్ని చేస్తున్నారని అన్నారు.రైతులు, నిరుద్యోగులు, కార్మికులు, సింగరేణి కార్మికులు, కుల వృత్తులు చేసే వారు అన్ని రంగాల వారిని కలుస్తూ వారి సమస్యలను వింటూ వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్నారు భట్టి విక్రమార్క అని అన్నారు. అంతే కాకుండా ఈ నెల 8 న నిరుద్యోగ నిరసన సభకు ప్రియాంక గాంధీ పాల్గొనున్నారని అదే రోజు భట్టి విక్రమార్క యాత్ర సరూర్ నగర్ చేరుకుంటుందని అక్కడ జరిగే బహిరంగ సభలో నిరుద్యోగులు, కార్మికులు, రైతులు, మానవతావాదులు, అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

**అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి**

ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. ఆరు నెలలుగా అకాల వర్షాలు కురుస్తుంటే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని అన్నారు. వెంటనే మార్క్ ఫెడ్ లు ప్రారంభించి రైతుల దగ్గర ధ్యానం కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తేమ తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టకుండా బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ఆధ్యర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, లకవాత్ సైదులు పల్లెబోయిన చంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ముజహిద్ హుస్సేన్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు దేవత్ శంకర్ నాయక్, సేవా దల్ నగర అధ్యక్షుడు సయ్యాద్ గౌస్,బీసీ సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు ఏసబోయిన శ్రీశైలం, మహమూద్, షేక్ వసీం,పర్వత శ్రీను, భీమ రెడ్డి రమేష్, దాసరి పూర్ణ చంద్,బోబుర్ నరేంద్ర,రిచింతల ఉపేందర్, షేక్ జాహిర్, పాష, గడ్డం వెంకటయ్య, చలపతి,కళంగి కనకరాజు, గాదరి బాబు, రంజాన్, అబ్దుల్ అహద్,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, కొంటెముక్కుల నాగేశ్వరరావు, మారం కరుణాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, బొడ తావుర్య నాయక్,మాజీ సర్పంచ్ రేమల్లే రమేష్, ఆలస్యం సూరయ్య, ఇర్లల కృష్ణ, తది తరులు పాల్గొన్నారు.





# విక్రమ్ మృతికి నివాళులు



చింతకాని, కెరటం న్యూస్

మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి విక్రమ్ అకాల మృతికి మాల మహానాడు నాయకుల తమ సంతాపం తెలిపారు.
మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గుంతేటి వీరభద్రం టిఆర్ఎస్ నాయకులు కాలంగి డేవిడ్ మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, తెలగ మల్ల శ్రీనివాస్, శ్యాం కుమార్, ప్రశాంత్, తదితరులు విక్రమ్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.



# గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం**

ఏన్కూర్, కెరటం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా గత ఏడు రోజుల నుంచి సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. గురువారం ఏన్కూర్ మండలంలో ఏడవ రోజు గ్రామపంచాయతీ కార్యదర్శుల వినూత్న నిరసన సందర్భంగా సమ్మెకు మద్దతు పల్లకి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి. చీఫ్ సెక్రటరీ, వెంటనే స్పందించి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల సంఘం నేతలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యను ప్రజా సమస్యగా మార్చి పోరాటాలు అన్ని పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు మద్దతు తెలిపిన వారు సిపిఎం మండల నాయకులు ఏర్పుల రాములు ఇటుకల లెనిన్ , గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు సాయి రాజేష్ జ్యోతి కోటమ్మ రాజేష్ రాణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు వారు చేస్తున్న వివిధ పనులను ముగ్గుల రూపంలో తెలియపరుస్తూ నిరసన తెలియజేశారు.

# ఆత్మహత్య యత్నం చేసిన కౌలు రైతును పరామర్శించిన కాంగ్రెస్ కిసాన్ సెల్ బృందం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతున్న మధిర నియోజకవర్గం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన కౌల్ రైతు చెక్కల లక్ష్మయ్య ను టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకట అన్వేష్ రెడ్డి గారు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లులి గారి సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క, టీపీసీసీ సభ్యులు వడ్డే నారాయణ రావు,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దాసరి దానియేలు, చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కొప్పుల గోవింద రావు బృందం ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రి నందు పరామర్శించి ఆయన ఆరోగ్యం గురుంచి డాక్టర్స్ ను అడిగి తెలుసుకున్నారు,ఆత్మహత్య యత్నానికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు, 6 ఎకరాలు పొలం కౌలు కి తీసుకొని మొత్తం మొక్కజొన్న పంట సాగుచేయగా గత నెలలో వచ్చిన వడగండ్ల వాన గాలి దుమరానికి పంట మొత్తం నాసినం అయినది ముఖ్య మంత్రి ఇస్తా అన్న ఎకరానికి 10 వేల నష్ట పరిహారం కూడా అందలేదు అని,కౌలు పెట్టుబడి అధికం కావడం తో ఎలా ఈ అప్పులు తీర్చాలని మనస్తాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు అని వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ బృందానికి తెలియజేశారు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,మీలాంటి వారు సమస్యల పరిష్కారం కోసమే సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు గారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నారు అని రైతులు ఎవరూ అధైర్య పడొద్దు అని వారికి ధైర్యం చెప్పారు.

# ఢిల్లీలో బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు సంతోష్ కుమార్, నాగేశ్వరరావులతో కలిసి రాజ్యసభ సభ్యులు రవిచంద్ర ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. దేశ రాజధాని ఢిల్లీ వసంత విహారులో కొత్తగా, అధునాతనంగా కట్టిన బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. కేసీఆర్ మొదట యాగశాలను సందర్శించి పూలు జల్లి నమస్కారం చేశాక, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య రిబ్బన్ కత్తిరించి నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. కార్యాలయంలోని



మొదటి అంతస్తులో ఉన్న తన ఛాంబర్ లోకి కేసీఆర్ ప్రవేశించి కుర్చీలో ఆశీనులయ్యారు. ఆయనకు వేద పండితులు ఆశీర్వచణాలు పలికారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఈ శుభకార్యానికి హాజరై పార్టీ సెక్రటరీ జనరల్ కే. కేశవరావు, మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, కొత్త ప్రభాకర్ రెడ్డి, బోర్లకుంట వెంకటేష్ నేతకాని, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ నాయకులు సికిందర్ రెడ్డి, జెన్నాయికోడే జగన్మోహన్, నాగసాయి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



## జేపీఎస్, ఓపీఎస్ లను వెంటనే రెగ్యూలర్ చేసి వారిని ఆదుకోవాలి

### పంచాయతీ కార్యదర్శుల నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపిన కల్లూరు మండల కాంగ్రెస్ కమిటి

**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శాంతియుతంగా జరుగుతున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రెటరీల నిరసనకు మాజీమంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ కమిటి నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దత్తపుత్రికగా చెప్పుకునే పల్లెప్రగతి కార్యక్రమంలో కార్యదర్శులు అహర్నిశలు పనిచేశారని, తెలంగాణకు పారిశుధ్యంలో ఎన్నో అవార్డులు రావడానికి పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీరు చేసిన సేవలు అభినందనీయమని తెలుపుతూ వారి డిమాండ్లకు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేసి, గడిచిన 4 యేండ్లు కాలాన్ని ప్రొబేషన్ కాలంగా గుర్తించాలి. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జెపిఎస్ ఉద్యోగులుగా ప్రమోట్ చేయాలి. 371జీవో వలన నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేసి పరస్పర మరియు స్పౌస్ బదిలీలు చేపట్టాలి. అదేవిదంగా మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలి. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, స్టేట్ ఎస్సీ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మండల బిసి సెల్ నాయకులు గుండ్ల పుల్లారావు, మండల ఎస్ సి సెల్ నాయకులు లో లింగపోగు కృష్ణ, తోట జనార్ధన్, జినుగు భాస్కర్ రావు, తెల్లురి కృష్ణ, బొడ్డు కృష్ణ, కల్లేపల్లి రమేష్, పోతురాజు నరేంద్ర, రమేష్ తదతరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సేవలు అభినందనీయం

### మల్లారం సర్పంచ్ మందడపు ఉపేంద్ర

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర ప్రజలకు తమ అమూల్యమైన సేవలు అందించి ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి సేవలు అభినందనీయమని మల్లారం సర్పంచ్ మందరపు ఉపేంద్ర పేర్కొన్నారు. ఈరోజు ఎండిఓ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రొంపి మల్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గొల్లమందల మోహన్ చైతన్య, కారుమంచి కృష్ణారావు, గొల్లమందల బాబురావు, మాతంగి పుల్లారావు, తడికమల్ల వెంకటేశ్వరరావు గొల్లమందల సత్యదేవ్. తదితరులు ఉన్నారు.

## కార్పొరేటర్ కమర్తపు మురళి కి శుభాకాంక్షలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఖమ్మం నగరం 24 డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి ని పలువురు పుష్పగుచ్చంతో అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ గా డివిజన్ ని అభివృద్ధి చేసి పచ్చదనం, పరిశుభ్రత విషయంలో జిల్లా కలెక్టర్ నుండి అవార్డు పొందిన కమర్తపు మురళి ప్రజా నాయకుడు గా డివిజన్ ప్రజల ఆదరాభిమానాలు పొందారని కొనియాడారు. పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన రాణించాలని, రాష్ట్రంలో పద్మశాలి సమాజానికి సేవలందించడం ద్వారా రాష్ట్రస్థాయిలో సమున్నత మైన పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. నగరానికి చెందిన అమరాన్ బ్యాటరీస్ డిస్ట్రిబ్యూటర్స్ సామాల బలరాం, సామాల రామకృష్ణ, చిరంజీవి సామాల యశశ్వని, నేలకొండపల్లి మండల నాయకులు మోర సత్యనారాయణ, గుండు మాధవరావు తదితరులు కమర్తపు మురళిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సాగర వీరునికి.. సాదర స్వాగతం



## పిల్లి అఖిల్ కు మంత్రి కేటీఆర్ అభినందనలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన పిల్లి అఖిల్ రెండు రోజుల కిందట షిల్లాంగ్ లో జరిగిన జాతీయ సైలింగ్ పోటీలలో హైదరాబాద్ కు చెందిన అలేఖ్య కాండు తో కలిసి డబుల్స్ లో గోల్డ్ మెడల్, లక్ష రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగింది. వీరు జూన్ 22 నుండి 27 వరకు టోక్యో లో ఒలింపిక్ వీక్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనాల్సి వుంది, దాని తరువాత టర్కీ లో జులై 27 నుండి ఆగష్టు 2 వరకు వరల్డ్ చాంపియన్షిప్ పాల్గొనాలి, ఖమ్మం జిల్లాకు చెందిన పిల్లి అఖిల్ జాతీయ, అంతర్జాతీయ మెడల్స్ సాధించాడు. వ్యక్తిగత విభాగం లో ఐదు గోల్డ్ మెడల్స్, 2 అంతర్జాతీయ సిల్వర్ మెడల్ సాధించి వున్నాడు, బెంగళూరు నందు బాయ్స్ స్పోర్ట్స్ అకాడమీ లో ఇంటర్నేషనల్ కోచ్ లు దగ్గర శిక్షణ పొందుతున్నాడు, మిక్సీడ్ డబుల్స్ లో అలైఖ్య కండు తో కలిసి రెండవసారి మెడల్ సాధించాడు. మొత్తం మీద వ్యక్తి గతం గా 15 మెడల్స్ సాధించాడు ఇతనికి స్పాన్సర్స్ వున్నట్లయితే ఇంకా ఎన్నో విజయలు సాధించే అవకాశం వుంది. నిన్న షిల్లాంగ్ లో జరిగిన జాతీయ సైలింగ్ పోటీలలో హైదరాబాద్ కు చెందిన అలేఖ్య కాండు తో కలిసి డబుల్స్ లో గోల్డ్ మెడల్ మరియు లక్ష రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగింది. వీరు జూన్ 22 నుండి 27 వరకు టోక్యో లో ఒలింపిక్ వీక్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనాల్సి వుంది, దాని



తరువాత టర్కీ లో జులై 27 నుండి ఆగష్టు 2 వరకు వరల్డ్ చాంపియన్షిప్ పాల్గొనాలి, ఖమ్మం జిల్లాకు చెందిన అఖిల్ జాతీయ, అంతర్జాతీయ మెడల్స్ సాధించాడు వ్యక్తిగత విభాగం లో ఐదు గోల్డ్ మెడల్స్, 2 అంతర్జాతీయ సిల్వర్ మెడల్ సాధించి వున్నాడు, బెంగళూరు నందు బాయ్స్ స్పోర్ట్స్ అకాడమీ లో ఇంటర్నేషనల్ కోచ్ లు దగ్గర శిక్షణ పొందుతున్నాడు, మిక్సీడ్ డబుల్స్ లో అలైఖ్య కండు తో కలిసి రెండవసారి మెడల్ సాధించాడు. మొత్తం మీద వ్యక్తి గతం గా 15 మెడల్స్ సాధించాడు ఇతనికి స్పాన్సర్స్ వున్నట్లయితే ఇంకా ఎన్నో విజయలు సాధించే అవకాశం వుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురకి కఠిన కారగార శిక్ష

**కొత్తగూడెం లీగల్, కెరటం న్యూస్**

గంజాయి అక్రమ రవాణా కేసులో నల్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సేషంట్స్ జడ్జ్ (స్పెషల్ జడ్జ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ )గురువారం ఎం. శ్యాం శ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం పోలీస్ వారు 2018-10-28 న వాహన చెకింగ్ చేస్తు%శీ%డగా సి ఆర్ పి ఎఫ్ క్యా%శీ%పు వద్ద కుంట నుండి హైదరాబాద్ వెళ్ళే ఏ పి ఎస్ ఆర్ టి సి ఆర్టీసీ విజయవాడ డిపో బస్సు నే%శీ%. ఏపీ 29 3554 లో 15 ప్యాకెట్ల గంజాయి 69 కిలోల గంజాయి వాటి విలువ రు. 3,45000/- ఏడుగురు నేరస్తులను పట్టుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్ గిరికి చెందిన గోపాల్ మండల్, దీపాంకర్ యస్ నామా, సంతోష్ సర్కార్, హైదరాబాద్ కు చెందినఅలీ ఖాన్, రాజీవ్ కుమార్ పటేల్, పులిమెట్ల చింతంగిపల్లి కి చెందిన స్వామి సర్కార్, మల్కాన్ గిరి కి చెందిన సమూలీ ముండా లను విచారించగా వారు నేరము ఓ ప్పుకున్నారని పంచనామా ద్వారా ఆట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ జి. యేసోబుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నాడు. అప్పటి ఇన్స్పెక్టర్లు పి. సత్యనారాయణ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేయగా, అప్పటి ఇన్స్పెక్టర్ కే. వినోద్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు . కోర్టులో 08 సాక్షులను విచారించారు. (ఏ5కు రాజీవ్ కుమార్ పటేల్ కు 2023 ఫిబ్రవరి 28న ఈ కోర్టులో 10 సంవత్సరముల కఠినకారకార శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించారు). ఈ రోజున గోపాల్ మండల్, దీపాంకర్కర్ ఎస్ నామ, సంతోష్ సర్కార్, సమూలీ ముండాలకు ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన గారగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమానా నాల్గురికి విధిస్తూ తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు ప్రోసీక్యుషన్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎం. హరి గోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఏఎస్ఐ గంజి శశిధర్ సహకరించారు.

# రైతుల గోడు పట్టదా..?



**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

తల్లాడ మండలం రంగం బంజర్ లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో తడిచి మొలకెత్తిన వరి ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి తక్షణమే కొనుగోలు చేయాలని గురువారం ఉదయం రంగం బంజర హైవే రహదారి పై రైతులకు మద్దతుగా బైఠాయించి రాస్తారోకో చేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్. రంగం బంజర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి నెలరోజులవుతున్న ఒక క్వింటా ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవటం మూలంగా ఇటీవల వచ్చిన అకాల వర్షాల కారణంగా ధాన్యం మొత్తం తడిచి మొలకెత్తడం జరిగింది. ఆవేదనలో ఉన్న రైతులు తమ గోడు మానవతారాయ్ గారి తో వెళ్ళబోసుకోగా మానవతారాయ్ హుటాహుటిన రంగం బంజర కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి తక్షణమే తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని రాష్ట్రప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. తేమ తాలు తరుగు పేరుతో క్వింటాకి ఐదు నుంచి పది కిలోల వరకు తీసివేసి రైతులను మోసం చేస్తున్న అధికారులు మిల్లర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని మానవతారాయ్ డిమాండ్ చేశారు. మిల్లర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై రైతుల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. రంగం బంజర కొనుగోలు కేంద్రంలో గింజ కొనకుండానే 8000 టిక్కీలు కొనుగోలు చేసినట్లు తప్పుడు లెక్కలు రాసి రైతులను మోసం చేసిన అంశంపై ఖమ్మం జిల్లా కలెక్టర్ న్యాయ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులతో మానవతారాయ్ ఫిర్యాదు చేయించారు. ఖాతా ఖర్చులు లారీ కిరాయిల భారం రైతులపైనే మోపి రైతుల్ని దగా చేయడం అన్యాయం అని ఆయన మండిపడ్డారు. ఈ విధంగా రైతులు పండించిన పంట కొనుగోలు కాక రోడ్లమీద ఉంటే స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు విదేశాల్లో విహారయాత్ర పేరుతో కులుకుతుండని మానవతారాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బార్ కిసాన్ సర్కార్ అనే ప్రగల్బాలు పలికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో కూర్చొని కార్యాలయ ప్రారంభోత్సవ సంబరాల్లో మునిగితేలుతున్నారని ఆయన దుయ్యబట్టారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా తెరిచి రైతుల్ని మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రాస్తారోకోలో తడిచి మొలకెత్తిన ధాన్యం వస్తాను రోడ్డుమీద పారబోసి ఆగ్రహంతో తగలబెట్టిన రైతులు. ఈ కార్యక్రమంలో రంగం బంజర రైతులు. లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ నాయక్, మోదెం రామకృష్ణారెడ్డి, ఎల్లంకి కమలాకర్ రావు, గాజుల రాజబోయిన నరసింహారావు, పాకలపాటి నరసింహారావు, కొమ్మూరి రామ్మూర్తి అప్పారావు పెండ్యాల నాగేశ్వరరావు ధర్మారెడ్డి సత్యనారాయణ పున్నారెడ్డి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఆదినారాయణ, బాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విదేశాల్లో విహారం**

**ఢిల్లీలో కార్యాలయ సంబరాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్**

**మొలకెత్తిన ధాన్యాన్ని రోడ్డుపై తగలబెట్టిన రంగం బంజర రైతులు**



## దడవాయిలకు, హమాలీలకు గుడ్ న్యూస్

**13శాతం రేట్లు పెంపు**

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఖమ్మం మార్కెట్ యార్డులలో పనిచేయు హమాలీలకు, దడవాయిలకు చెల్లించు రేట్ల పెంపుదల గురించి ఖమ్మం అడిషనల్ కలెక్టర్ ఎన్ మధుసూధన్ అధ్యక్షతన కలెక్టరేట్ లో గురువారం గురువారం సాయంత్రం 6.00 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లపై 13శాతం పెంచుటకు అన్ని వర్గాల వారు అంగీకరించినారు. ఈ సమావేశంలో మార్కెట్ ఛైర్-పర్సన్ దోరేపల్లి శ్వేత, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సోములు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, రాజేందర్, డిస్ట్రిక్ట్ సప్లయి అధికారి, వర్తక సంఘ ఎగుమతి, దిగుమతి శాఖల, కార్మిక సంఘాల, వివిధ రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అత్యాచారం, హత్యకాదు... రోడ్డు ప్రమాదం

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**



**ఖమ్మం క్రైం బ్యూరో, కెరటం న్యూస్**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం రామన్నకుంట తండాకు చెందిన సుమారు 45 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ మృతి ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ హత్య కేసు నమోదు చేసి విచారణ వేగవంతంగా చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మీడియా సమావేశంలో తెలిపారు. బానోతు నీలమ్మ తన అత్తగారు బానోతు మల్లమ్మ తో కలిసి ఖమ్మంలో తన వైద్య చికిత్స కోసం ఏప్రియల్ 27న బయలుదేరి ఖమ్మం రైల్వేస్టేషన్ లోని కృష్ణా ఎక్స్ప్రెస్ రైలు నుంచి దిగి అక్కడి నుంచి ఆటోలో మమత ఆస్పత్రికి ఆస్పత్రికి వెళు ండగా బానోతు మల్లమ్మ మూత్ర విసర్జనకు వెళ్లేందుకు ఆటోలో నుండి దిగగా, దీన్ని అవాంఛనీయ ప్రయోజనంగా భావించి ఆటో డ్రైవర్ నీలమ్మతో పాటు తన ఆటోను కదిలించాడని, ఈ విషయాన్ని గమనించిన మల్లమ్మ తిరిగి వారి గ్రామానికి వెళ్లి ఫిర్యాదుదారుడికి మరియు ఇతరులకు తెలియజేయగా, ఫిర్యాదుదారుడు ఖమ్మం వచ్చి బానోత్ నీలమ్మ కోసం పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో మే 2 తేది సాయంత్రం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఏప్రియల్ 28న ఉదయం 10:00 గంటలకు గుర్తుతెలియని వ్యక్తి బానోత్ నీలమ్మ ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపిందని, నీలమ్మ ను ఎవరో గుర్తుతెలియని నేరస్థులచే కిడ్నాప్ చేసి హత్య చేసి ఉంటారని, న్యాయం చేయాలని అభ్యర్థించి బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, ఖమ్మం వన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేపట్టారని తెలిపారు. మృతురాలు నీలమ్మ. చైతన్యనగర్ క్రాస్ రోడ్ వద్ద గ్రాండ్ ఫర్నిచర్ షాప్ ముందు రోడ్డు దాటుతుండగా ఎల్లంకి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం బజాజ్ ప్లాటినం తో ఆమెను బలంగా ఢీకొట్టడం జరిగింది. ఆమె తలకు తగిలి తీవ్రమైన గాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆనంతరం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని తెలిపారు. బైక్ రైడర్, ఆటో డ్రైవర్ ను బైక్ ను గుర్తించామని తెలిపారు. మహిళ మృతికి గల కారణాలను కనిపెట్టేందుకు అడిషనల్ డీసీపీ శ్రీ సుభాష్ చంద్రబోస్ గారి ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ ఏసీపీ శ్రీ గణేష్ మరియు ట్రైనీ ఐపిఎస్ శ్రీ అవినాష్ కుమార్, సిసిఎస్ ఎసిపి రవి కుమార్ పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అభినందించారు.



## నా పుట్టినరోజు వేడుకలు ఎవ్వరూ నిర్వహించవద్దు

**టీపీసీసీ సభ్యులు రాయల**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కష్ట కాలం లో ఉన్న రైతుల కోసం మద్దతుగా తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్న టీ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తన బర్త్ డే వేడుకలు ఎవరూ నిర్వహించవద్దని పిలుపునిచ్చారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారనీ, వారి కోసమే మనం పోరాటం చేద్దామని రాయల నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన నేడు తన జన్మదినం సందర్భంగా ఎవరూ ఎలాంటి వేడుకలు చేయవద్దని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు సూచించారు రాయల నాగేశ్వరరావు. తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు.అకాల వర్షాలతో ధాన్యం తడిచి రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో తన పుట్టినరోజు వేడుకలు ఎవ్వరూ చేయవద్దన్నరు.ఏదైనా చేయాలనుకుంటే రైతుల పక్షాన నిలబడి పోరాటం చేద్దామని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.రైతులు తీరని కష్టాల్లో ఉన్నారని వారికి అండగా తాను ఉంటానన్నారు రాయల నాగేశ్వరరావు.

## నయీం డైరీ ఏమైంది?

**నయీం నోట్లు, భూములు, బంగారం ఏమైనాయి?**

**నయీమ్ కు ఈ ప్రభుత్వానికి తేడా ఏంటి?**

**తెలంగాణలో పెరిగిన నిరుద్యోగ సమస్య**

**తెలంగాణ సాధించిన ప్రగతి 5 లక్షల కోట్ల అప్పేనా?**

**కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం**

**తెచ్చుకున్న తెలంగాణ లక్ష్యాలు ఎక్కడ నెరవేరాయి?**

**మీడియా చిట్ చాట్ లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**భువనగిరి నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి**

గ్యాంగ్ స్టార్ నయీమ్ ఎన్కౌంటర్ జరిగి ఏళ్లు గడుస్తున్నా ఇంకా డైరీ ని బయట పెట్టకుండా ప్రభుత్వం ఎందుకు గోప్యంగా ఉంచుతున్నదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 49వ రోజు గురువారం నాడు భువనగిరిలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయీమ్ ఎన్కౌంటర్ తర్వాత ఆయన ఇంట్లో వేల కోట్ల రూపాయల నోట్లు, భూములు, బంగారం, ఆభరణాలు, వజ్రాలు దొరికినట్లు మీడియాలో ఐదారునెలపాటు కథనాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. నయీం అక్రమంగా సంపాదించిన భూములన్ని ఇప్పుడు ఎవరి పాలు అయినాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నయన్ ఆస్తుల విషయాన్ని గోప్యంగా దాచిపెడుతూ దాటవేసి ధోరణి అవలంబిస్తున్న ఈ ప్రభుత్వానికి ఎన్కౌంటర్లో హతమైన గ్యాంగ్స్టర్ నయింకు పెద్ద తేడా ఏమున్నదని విమర్శించారు. ఐదు ఆరు నెలలపాటు నయీమ్ ఆస్తులు అరాచకాలు, భూభాగోతాలపై ఐదు ఆరు నెలల పాటు మీడియాలో కథనాలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిని ప్రభుత్వం ఖండించలేదంటే మౌనం అర్ధాంగికారం అనే విషయం అర్థమవుతుందన్నారు. నయీమ్ ఎన్కౌంటర్ తర్వాత రికవరీ చేసిన ఆస్తులు అన్నిటిని ప్రభుత్వ ఖజానాలో జమ



చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రాణహిత ప్రాజెక్టును చంపివేసి కాళేశ్వరం గారి డిజైన్ చేసి అన్నారం మేడిగడ్డ సుందిళ్ల బ్యారేజీలు కట్టి ఇప్పటి వరకు కేవలం 110 టీఎంసీలు మాత్రమే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎత్తిపోశారని తెలిపారు. కానీ శ్రీపాద ఎల్లంపల్లి నుంచి దిగువకు 1500 టీఎంసీల నీళ్లు వృధాగా సముద్రం పాలయ్యాయని వివరించారు. రూ. 1.25 లక్షలు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ద్వారా ఒక ఎకరాన్ని కూడా ఆధనంగా నీళ్లు ఇవ్వలేదన్నారు. ఆదిలాబాద్ నుంచి భువనగిరి వరకు పాదయాత్ర చేసిన గ్రామాల్లో ప్రజలు సరైన ఇండ్లు లేక, కొలువులు రాక, ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూములపై హక్కులు కోల్పోయి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడు తుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతి భవన్, సెక్రటేరియట్ కట్టి తెలంగాణ వెలిగిపోతుందని అనడం విడ్డూరమన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల లక్ష్యాలు నెరవేరలేదు కానీ రాష్ట్ర ప్రజలకు ఐదు లక్షల కోట్ల అప్పు, నిరుద్యోగ సమస్య ,ఉద్యోగ అవకాశాలు లేనటువంటి సమాజం, అనేక చట్టాల ద్వారా భూములపైపొందిన హక్కులు ధరిణి ద్వారా కోల్పోవడం టిఆర్ఎస్ పరిపాలనలో జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరిగి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ కాంతాలపల్లి పాలమూరు -రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. గీత, నేత,యాదవ బలహీనవర్గాలకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు బీసీ సప్లై చట్టం తీసుకువచ్చి జనాభా తమాషా ప్రకారంగా నిధులను కేటాయిస్తామని ప్రకటించారు. ల్యాండ్ అసైన్మెంట్ కమిటీలను పునరుద్ధరణ చేసి రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నిటిని పేదలకు పంచుతామని వెల్లడించారు. ధరణి వల్ల భూముల పైన హక్కులు కోల్పోయిన వారికి తిరిగి ఆ హక్కులు తీసుకురావడానికి పాత రెవిన్యూ రికార్డులో ఉన్న అన్ని కాలమ్స్ ను తిరిగి తీసుకువస్తామని చెప్పారు.